

# పసిడి కుండలు

'శాండిల'

పెట్టుకున్నారు. మీరంతా ఏమనండీ వీళ్ళు స్వయంగా చోరీ చెయ్యకపోయినా దొంగ యెవరో వీళ్ళకి తెలవకపోదు. వీరన్న కాపే ఉరిమినట్లు అన్నాడు "ఒరే అబ్బీ! మీరు ఏమన్నా అనండి— పసిడి కుండలు మిమ్మల్నిదాటి ఎక్కడికీ యెగిరి పోవు. మూడురోజులు టైమిచ్చాం. మీరు తేల్చినా సరేసరి. లేకపోతే మీ తోళ్ళువొల్చి నిజం గక్కిస్తారు మేం గాకుంటే పోలీసు వారే- మీ యిష్టం" అని లేచాడు. అరుగు మీద జనం సల్చబడ్డారు. సుబ్బడూ, గవ రయ్యా యిళ్ళ దారి పట్టారు ఇదరూ మౌనంగానే నడుస్తున్నారు. గవరయ్య కళ్ళలో నాలుగేళ్ళనాడు వాడూ. తనూజేరి జరిపించిన చోరీ— అందులోనూ తానెలా దాటిపోయిందీ వాడు దొరికీకూడా తన నెలాగ కట్టేసిందీ లీలగా మెదులుతూంది.

పేట తాణాకి యెనిమిది క్రోసుల దూరానికి పైగావున్న కానారం కొత్తూరులో వేశారు తనూ. సుబ్బయ్యా కన్నం మరి ఐదుగురు జట్టుతో. కొత్తూరు పెత్తందారు గారి నాలుగు మండువాల లోగిలీ అది. కడుపుతోవున్న నడిపి కూతుర్నీ. పాలే రునూ కాపుంచి పెద్ద కాపుగారు సకుటుంబ సమేతంగా పెద తిరుపతి యాత్ర వెళ్ళారు. చీకటి రాత్రుళ్ళు చినుకూ గాలీ - కన్ను పొడుచుకున్నా ఆనని రేయిని సుబ్బయ్య కాగడాలతో బయలుదేరాడు. సరిగ్గా సగం రాత్రిపై దాటింది. గవరయ్య మిద్దె గదికి కన్నంవేశాడు. సుబ్బయ్య హంగుదారు లతో భోషాణం గదికి దారితీశాడు. అడ్డొచ్చిన చూలాలికడుపు కాల్చేశాడు సుబ్బడు కాగడాలతో - ఆ పిల్ల పేగులు కమిలి కుప్ప కూలిపోయింది. వాడి చౌపుదార్లు పాలేరు కాళ్ళూ చేతులూ కట్టేసి నోటిలో గుడ్డలు కుక్కి మూలకు త్రొక్కేశారు. ఇంక మరి ఆ ముఠాకు తిరుగులేక పోయింది. దాదాపు రెండు గంటలకు పైగా దోపిడీ సాగింది. భోషాణం వగల గొట్టేశారు. అందులో యిాడి ముంతనిండా వున్న పాతకాలంనాటి బంగారు నగలు తీసేశారు-గుత్తపు కాసులపేరు, దొరుగళ్ళు, జిగినీ,నాను మామిడిపిందెల మొలత్రాడు. ముప్పేట చంద్రహారం. కంటె. దండ గడియాలు, వలకసర్లు, పొళ్ళకమలాలు సరిగా తూచినట్లు రెండు తాటి ఆకుల మంగాలలో గట్టేశారు. తనూ. సుబ్బయ్యా చెరొకటీ ఆ మంగాలు బుచ్చుకున్నారు. మిగతా వాళ్ళను తలకొకదారినీ మన్యం మొగలకు పొమ్మన్నారు. వాళ్ళు మటుకి సింగరమ్మ చింత దాకా ఆ వూసూ. యీ వూసూ ఆడుకుంటూ అంగలమీద నడిచి వచ్చారు. సుబ్బయ్య ఆగాడు "గవరయ్యా! అమ్మోరి వాటా మాట" ఖణేలు మని అడిగాడు.

"ఆయమ్మ కేముందిరా కన్నం బారింది గనక పుంజునిచ్చేద్దాం. అదీ కాదంటావా మేక పోతునో. గొర్రె పొట్టేలునో వేసేద్దాం" గవరయ్య ఊతనిచ్చాడు.

"సరే అమాస కేసేద్దాం- ఓ వని చెయ్యరా- నువ్వు ముందుకెళ్ళిపో. నేను కొంచెం తాళి వస్తాను. ఎందుకేనా

మంచిది" సుబ్బయ్య సలహా యిచ్చాడు గవరయ్యకు.

చుక్క పొడిచింది పేట ఠాణాకి చేరుకునేసరికి గవరయ్య. హెడ్ కానిస్టేబులు పాషా నిద్రమత్తులో మడత మంచంమీద గుర్రు కొడుతున్నాడు. గవరయ్య పుణ్యం బుచ్చి దాటేశాడు ట్రంకురోడ్డు– ఠాణా దాటితే వాళ్ళకు గండం గడచి పిండం బయటపడినట్లే.

మరో పదిహేను నిమిషాలకు పాషా లేచాడు. గస్తీకని ఠాణా కచేరీ బయటికొచ్చాడు. కరీంబీడీ ముట్టించి దట్టంగా ఒక దమ్ములాగాడు. బీడీకొసనున్న ఎర్రని అగ్నికణం ఆ చీకటిలో కొంతలో కొంత పాషా కళ్ళ మసకల్ని దూరం చేయడానికి ప్రయాసపడింది. కొండల తట్టునుంచిపెద్ద రోడ్డును దాటుతూ ఎవరో వస్తున్నఅలికిడి అంతే-పాషా దేవాంతకుడు. అతడు మనిషి కాదు. కాలాంతకుడు. వంట్లాం జేబులోంచి ఆరు బ్యాటరీల టార్చి తీశాడు. ఆ ఎదురొచ్చే మనిషి కళ్ళల్లోకి సూటిగా వేశాడు. అంతే- సుబ్బడి ప్రాణాలు ఉన్న పట్టున మీది కెగసిపోయాయి. త్రుటిలో పసిగట్టేశాడు పాషా యానాది సుబ్బయ్యను. నక్కను దొక్కి వస్తున్నానని అంతదాకా ఉబలాటపడుతున్న సుబ్బడికి తాను త్రొక్కినది కోడెనాగుతోక అని గుణించుకోడానికి ఆట్టేసేపు పట్టలేదు. "ఎవరదీ- సుబ్బిగా!" ఇది పాషా కంఠంగాదు - కారు వాన ముందు శిశిరంలో ఆకాశాన్ని పగలగొట్టే ఉరుం. సుబ్బయ్య కిమ్మనలేదు. ఇంకా వాడికి బ్రదికిపోదామనే దిలాసాయే. సాకులకోసం వాడి మెదడు వెదుకు పెట్టుకుంటోంది.

"ఏరా - బఖాల్ - మాట్లాడవు- నిలు- ఖబడ్దార్!" గద్దిస్తున్నాడు కానిస్టేబులు పాషా. సుబ్బయ్య దిరాయించుకున్నట్లు అడుగులేశాడు. "నిన్నేరా బద్మాష్ – నిలవ్వేం" గర్జించాడు పాషా. సుబ్బయ్య భుజమ్మీది మంగాం నన్నే మిషతో దాటిస్తావీ ప్రమాదాన్నుంచి అన్నట్లు వాడిని దురదబెడుతూ కరకరలాడింది.

"ఏరా- నిన్నే- ఏమిట్రా ఆమంగాం?" నిలవదీశాడు పోలీసు.

నదురూ బెదురూ లేనట్లు తడుముకోకుండా జవాబిచ్చాడు సుబ్బడు- "వేట మాంసమేమీగాదు సార్" వాడూ అఖండుడుగా.

"మాంసంగాదే అనుకో- మరి అదేవిటీ?"

"వేట కెడితే ఏమీ దొరకలేదు సార్. దేగ చెడి మిడతల్ని బట్టిందన్నట్లు రెండో



రు. 1116 బహుమతికి
పోటీలో మొదటి నవల

తన జీవితం చీకటి సమస్యగా నిలిచినా తనవాళ్ళ జీవితాలకు 'కొత్త వెన్నెల' పంచిన తరుణారుణ తన్వి కథ

"కొత్త వెన్నెల"

రచన:
శ్రీ సుభా

త్వరలో ప్రారంభం!

మూడో తేనెపట్లు దొరికాయి. నందకాడ శింగరమ్మ చింతదాపుల" సర్దుకుంటున్నాడు గజదొంగ. తేనె మాట వినగానే పాషా వూపూ, కుదుపూ తగ్గిపోయాయి. ఏనాడు ఏ వేట దెచ్చినా సుబ్బయ్య తనకు చెప్పకుండగా వెళ్ళడం జరగదు. అకాడి కొస్తే తాను తీసుకోగా మిగిలిందే వాళ్ళ వాటా. తేనె, లక్క, నులక ఇలాంటివంటే పాషాకు గిట్టవని సుబ్బయ్య అనుభవం మీద గ్రహించిన విషయం. కనుకనే ఆ యెత్తు యెత్తాడు. కాని విధి వాడికి యెదురు దిరిగింది.

క్షణంలో పాషా మెదడులో క్రితం సాయంత్రం సబిన్‌స్పెక్టరుగారు చెప్పిన సంఘటన గుర్తుకొచ్చింది. ఇన్‌స్పెక్టరు గారి అప్పగారు హఠాత్తుగా పక్షవాతంతో నాలుగు రోజులనాడు మంచానబడ్డది. వైద్యులు చెప్పారు పావురాయి నెత్తురూ, తేనే పుష్కలంగా వాడమని. పాషా యెప్పుడూ తేనె గురించి పట్టుబడతాడని కలలోకూడా అనుకోని సుబ్బడు ఆ వన్నాగం వన్నితే తన వుచ్చు తనకే ఉరియౌతుందని కానుకోలేకపోయాడు. "ఏంటి – తేనె. ఒరే - సుబ్బడూ! నేను నిన్ను ఎన్నడూ తేనె అడుగలేదురా. కానైతే సబిన్‌స్పెకరుగారికి అవసరం వచ్చిందిరా. ఇక్కడే మంగాం దింపేసి ముంతలోకి పిండెయ్య ఆ తేనె" హుకుం జారీ చేశాడు పాషా.

"అలాగా బాబూ- ఈ రాత్రిని ఇక్కడే ఎందుకూ పిండడం? బారెడు పొద్దెక్కకుండా తమ పాదాలకాడికి నే దెస్తా" అహా! ఏం ధైర్యం వీడిదీ? అందుకే గామాలు దొంగతనం అంటే చేసాకీగా సాగిస్తున్నాడు ఇన్నేళ్ళుగా. ఈ విద్యలో వీడు ఆరితేరాడు- రాటుమీరాడు. దొంగలకు నాయకుడైనాడు. కాని నానుడి వుండనే వుంది "నూరు గొడ్లను దిన్న రాబందుకి ఒకటే గాలిపెట్టు" అని.

"అది కుదరదు. పెటు ఆ మంగాం అక్కడ" ఇంక సుబ్బయ్యకు "హుకుం కే తాబే" గాక తప్పింది కాదు. మరివాడు ఏంచేసినా ఇంక సాగదు. పాషా నడుమున వ్రేలాడే లాఠీకర్ర వాడి వెన్నుపట్టుమీద తాండవం ఆడుతుంది. వొళ్ళు హూనం అయిపోతుంది. అయిపోయింది. ఆనాటికి యానాది సుబ్బయ్యపని అంతా అయిపోయింది. సొత్తుతో సొంతం దొంగల నాయకుడు దొరికిపోయాడు. పాషా మంగాం చేత్తో బట్టుకుంటూ "ఇదేం తేనెరా- ఇంత బరువా?" దిగ్భ్రాంతి చెందాడు.

యానాది సుబ్బయ్యను కొట్లో పడేయించారు. మరునాడు ఇన్‌స్పెక్టరుగారు ఎంత బలవంతంచేసినా సుబ్బడు నిజం చెప్పలేదు దొంగతనం ఆరా దొరకలేదు పోలీసువారికి. మొత్తం కేడీల నాలుగుజట్ల వాళ్ళనూ పిలిపించారు ఠాణాకు. గవరయ్య సుబ్బయ్య ముఠాలో ఇతరులు కూడా స్టేషనుకు హాజరయ్యారు. ఒకళ్ళకు తెలీనీకుండా మరొకరిని సుబ్బయ్య యెదుటబెట్టి వాళ్ళ కళ్ళెదుట, సుబ్బయ్యను రక్తాలు కారేటట్లు చితకగొట్టినా వాడు మాత్రం వీళ్ళ అజ తెలియనియ్యలేదు. వీళ్ళలో ఏ ఒక్కడికీ కూడా కొత్తూరు చోరీతో ఏమీ సంబంధం లేదన్నాడు. గవరయ్య సుబ్బడి ధీమాను చూసి విస్తుపోయాడు. నేరం సరిగా రుజువు కాలేదు. సాక్ష్యాలే

నిలబడకపోవడంతో సొత్తు పాషా చేతికి సుబ్బయ్యా నుంచి నేరుగా దొరకడమే నేరంగా కోర్టువారు సుబ్బయ్యకు రెండేళ్ల కఠినశిక్ష విధించారు. ఈ కథంతా గవరయ్య మనసులో కదలాడింది. సుబ్బయ్యా చేసిన మేలుకు కృతజ్ఞతగా తను సుబ్బడి భార్య సోములమ్మకు వెయ్యి రూపాయిలు రొక్కం యిచ్చింది కూడా వాడికి గుర్తుకొచ్చింది.

ఆపదనుంచి తననుకాపాడినందుకు తన పెళ్ళాం వీరమ్మ పోరుపడలేక శింగరమ్మకు కోడిపుంజును బలికూడా వేయించాడు గవరయ్య. మరి ఈ వుదంతమంతా ఈనాడు గవరయ్యకు సుబ్బయ్యను పెదకాపు వీరన్న తాకిడి నుంచి గానీ పోలీసు దాడి నుంచిగానీ రక్షించాలని ఊతనివ్వడం లేదు.

ఆనాటి రాత్రి - పాలెంలో మారుమూల యానాది గూడెంకు ఒక్కగానొక్క పిల్ల లోగిలి అని జనం అంతా విరగబడి వెక్కిరించుకుంటున్న గవరయ్య యింట్లో జరిగింది చిన్న రగడ- రమారమీ పదకొండు గంటలయింది. గదిలో వెదురు మంచం పైన పువ్వుల దుప్పటి పరచి వీరమ్మ వేసిన పక్కమీద అటుగా దిరిగి పడుకున్నాడు గవరయ్య. మాగన్నుగా నిద్ర పడుతున్నదేమో ! వెన్నున ఒక్క చరుపు చరచి "జరుగు హెస్" అని నిమురుతున్న వీరి అరచేయి గవరయ్యను వేడెక్కించి మత్తునుంచి కైపు దెసగా వాణ్ణి మేల్కొలిపింది. శిశిరం చివరి రోజులేమో పోతూ పోతూ చలి చివరిచురుకు చూపిస్తోంది. పడుచు పెళ్ళాం పిలుపు విన్నట్లే విని గవరయ్యా ఇటుతిరిగి వీరిని ఉన్నట్టుండి గట్టిగా వాటేసుకున్నాడు. ఆ కౌగలింత కైపులో ఊగుతూ కూడా వీరమ్మ దడదడ కొట్టుకునే పెనిమిటి గుండె సవ్వడి పసికట్ట గలిగింది. ఒకటికి రెండుమార్లు ఆ లేత యిల్లాలు ఆ ధ్వని విన్నది. ఆ స్వరం కామానిది కాదు. భయ కంపిత చిత్తానిదని! ఆమె నిర్ధారించుకుంటూనే "ఏటిరా ఇది మాఁవా? గుండె అలా కొట్టుకుంటోంది" గాభరాయే ప్రశ్నగా వచ్చింది వీరమ్మ నుంచి.

"ఛ: ఏఁవుందేటే?"

"మాఁవా. ఏమో నా కెరికలేదుగాని గుబులుగా వుంది."

"శీతగాలికి వాటేసుకున్నప్పుడు ఒక్కోసారి అలాగే వుంటుంది."

"మాఁవా- పసిడికుండల పని యెవరి దంటావు ?" గుండెల్లో ముల్లులా గ్రుచ్చుకుంది గవరయ్యకు యీ ఆరా.

"మటి-మటి- మన సుబ్బయ్యకేమైనా తగుల్తుందేమో దెబ్బ !"

"అది కాదురా. రేపు నిన్నూ, అతణ్ణీ రాజాకు లాగిస్తారంట- ఆనాడు నిన్ను గాపాడాడుగదా మరి ఇప్పుడు నువ్వు వాణ్ణి గాయలేవా ?"

"ఏంటే నువ్వనేది ? అందుకని నేను దెబ్బలు తిని సుబ్బయ్యను వదిలించమనా నీ వూసు ?"

"కాదురా-నీకు జాలీ, కనికారం లేవురా. ఆనాడు సుబ్బయ్య మనల్ని కాపాడబట్టి




కేశ సంపదకు

రీటా




స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది



## 'టార్సో శిల్పం'

ఈ శిల్పంలో స్త్రీ లక్షణాలు గోచరిస్తున్నప్పటికినీ. శిల్పం తాలూకు తల మాత్రం ఎక్కడ వున్నదో ఆ చిన్నారి బాలికకు కనిపించలేదు. ఇటువంటి శిల్పాలను 'టార్సో' శిల్పాలని అంటారు. ఈ శిల్పాలలో ఆశావాదం కంటే నిరాశావాదమే ఎక్కువగా కన్పిస్తుంటుంది. దీనిని నిర్మించిన శిల్పి పేరు గ్రిమిక్. ఈయన ఎక్కువగా స్త్రీ శిల్పాలనే మలిచారు. అందులో కొన్ని సంపూర్ణ స్త్రీ రూపాలు కూడా వున్నాయి. ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో ప్రఖ్యాత శిల్పులలో ఒకరుగావున్న గ్రిమిక్. బెర్లిన్‌లోని విజువల్ ఆర్ట్ కళాశాలలో ప్రొఫెసరుగా పని చేస్తున్నారు. ఈ శిల్పాన్ని గ్రిమిక్ సిమెంటుతో తయారు చేశారు.

---

బ్రతికి బయటపడ్డావు. పైడి సొమ్ములు చిదక్కొట్టి బంగారం పిసరు పిసర్లుగా అమ్ముకుని చిన్న బంగాళా కట్టిరిగోడలపై నిలబెట్టుకున్నాం. నాకో - మెడలోకాస్తంత మిసమిసలాడ్డంతో పాలెం అంతా నిన్న మొన్నటిదాకా ఆడిపోసుకుంటూనే వుంది. "కన్నగాడి పెళ్ళాం గౌరిదేవీ, దొంగాడి పెళ్ళాం దొరసానీ" అని ఇటు దిప్పి అటు దిప్పి వీరమ్మ ఎన్ని మెలిత వేసినా గవరయ్య కొరుకుబడలేదు.

కాదలచింది అయ్యే వూరుకుంది. మూడు రోజులైనా దాటకండా పాలెం పెద్దలు నేరం సుబ్బయ్య నెత్తిన రుద్ది అబద్ధ సాక్ష్యం బనాయించి పసిడికుండల చోరీ పేట ఠాణాలో నమోదు చేయించారు. పోలీసులు సుబ్బయ్యను చావగొట్టి జైల్లో త్రోసేశారు. గవరయ్యనూ. మరి యిద్దరనూ గదమాయించి నాలుగు తన్ని తగిలేశారు. పగ వున్నచోట కొడితే ఎక్కడో తగిలిందన్నట్లయింది. గవరయ్య కిమ్మనకుండా తుక్కిన పేనులా యిల్లు దూరి కూర్చున్నా వీరికిమాత్రం అనుమానం పోలేదు. ఔను. ఎలా పోతుందీ? గవరయ్య దొంగలకే దొంగైపోయే! ఇదంతా ఒక యెత్తు వీరమ్మకు పోలేరమ్మవట్టు ఒక యెత్తు. అందునా దానికి అమ్మవారంటే ఎంత భక్తో అంత భయంకూడా వుంది. నిజంగా తన మొగుడేగనక నేరంచేసివుంటే ఆ తల్లి వూరుకోదని భయం. పాలెంలో పోలేరమ్మ సత్యం ఎన్నోమార్లు రుజువౌతూ వచ్చి ఇట్లాంటివాళ్ళ నమ్మకాల్ని మరింత పేరుకోబెట్టింది

ఇంక అమావాస్య యెన్నో రోజులు లేదు. గవరయ్య పట్నం వెళ్ళివచ్చి తప్ప త్రాగి రాత్రిని వీరిని రెండో మూడో దంచాడు. దానికిదేమీ క్రొత్తకాదు. అయితే వీరిని కలవరపెట్టింది మరొకటి. సగం రాత్రి గడిచాక గవరయ్య భళక్కున కక్కుకున్నాడు. పుల్లకల్లు పడలేదో-మరేమో అని సంబాళించుకున్న వీరి దాన్ని గైసెయ్యలేదు. ఝాము తిరక్కుండా మళ్ళీ వాంతి అయ్యింది. మళ్ళీ గంటకు ఇంకొక వమనం. బుడ్డి దీపపు వెలుతురులో దుప్పటి మీది మరకలు నెత్తుటి ఛారికలు చూసీచూడ్డంతో వీరికి గుండె ఆగినంత పనయ్యింది. "లే లేవేంరా మావా! ఇదేటి నెత్తురు గక్కుతుండావు?" ఆత్రుతతో వూపేస్తోంది మొగుణ్ణి. వాడు మాట్లాడడే!

తెల్లవారుతూనే పాలెం ఆచార్యులు గారిని బ్రతిమాలి మొగుణ్ణి చూపెట్టింది. మధ్యాహ్నానికి భేదులు కూడా మొదలైనాయి. వీరికి ఏమీ పాలుపోవడంలేదు. కాలం గడుస్తోంది వేగంగా. గంగవెర్రులెత్తుతున్నాయి వీరికి. దేవతలు. దయ్యాలు. అమ్మవార్లు గుర్తుకు వచ్చేస్తున్నారు. గడియ గడియ గడుస్తున్నకొద్దీ గవరయ్యకు కాలం ఆసన్నమైపోతున్నట్లు వీరికి అన్నీ అపశకునాలే ఎదురౌతున్నాయి. గవరయ్య మటుకు ఎంతగ్రుచ్చి గ్రుచ్చి అడిగినా పసిడికుండల మాట ఊఁ అనడు కాదూ అనడు ఉండబట్టలేక వీరమ్మ ఒక నిర్ణయానికి వచ్చేంది. "తల్లీ! పోలేరమ్మా! నా మొగుడికి నీ పసిడికుండల మాట ఎరికివున్నా లేకున్నా సరే - నా తాళిబొట్టు కాపాడు. నీకు నేను అమావాస్యకు క్రొత్త కుండలు ఎత్తిస్తా - నా ప్రాణం

మీద ఒటు— ఇదే మీసి కట్టు" అని కాసు బంగారం ముడుపు గట్టింది. గవరయ్యకీ తంతంతా వింతగా తోచి వాణ్ణే వెర్రెత్తించేసింది.

ఏ దేవుడు చక్రం అడ్డు వేశాడోగాని గవరయ్యకు రక్తభేది కట్టడింది. డోకులు కూడా క్రమేపీ తగ్గుమొగం పట్టాయి. పాలెం ఆచార్యులుగారు మాత్రం ఇది నా మందు ప్రభావం అని బల్ల గుద్ది వాదిస్తున్నా వీరి ఆయన్ను కాదనలేక పోయింది కానీ దాని పట్టు ఇది పోలేరమ్మ సత్యమే అనీ గవరయ్యకు పత్యం బెట్టిన నాటినుంచే వీరి పోరు మొదలుపెట్టింది పట్నంవెళ్ళి పసిడికుండలు పురమాయించాలని. ఇదిగో చూద్దాం అదుగో చేయించవచ్చునంటూ గవరయ్య తాత్సారం చేయ జూసుంటే "ఒరే మాంవా ఇది అమ్మతో వ్యాపారం. ఆపద మొక్కులనుకునేవు! బతుకుతో చెరలాటం-ప్రాణాలతో జూదం. అదీగాకున్న అంత ఏడుసావెందుకూ? ఇల్లూ, బంగారం ఆవేళ పోలేరమ్మ తల్లి చల్లగా చూసి దాటించబట్టి సరిపోయింది గానీ— లేకపోతే సుబ్బయ్యకన్నా గడ్డోడివా నువ్వు?" అని అదమాయిస్తోంది.

ఎప్పుడూ లేనిది పాలెం ప్రాంతంలో ఆయేడు ఫాల్గుణ మాసంలో మేఘం గమ్మింది' మాఘ ఫాల్గుణాల్లో మేఘాలొస్తే ఏట్లు పూళ్ళు ఏకమౌతాయన్న వ్యవసాయ సామెత మరొకసారి రుజువయ్యింది. మన్యం ప్రాంతంనుండి పల్లపునాటిదాకా పది దుక్కులకుపైగా వానపడింది. పాలెం యేరు పరువళ్ళు త్రొక్కింది.

వానవెలిసిన ప్రొద్దు వీరన్న కాపుగారింటి దగ్గర కాసారంగన్న పుకారు పొడిచింది. "ఏట్లో కుండలు దొరికాయి - మామూలు కుండలుగావు పసిడికుండలు. మన వూరి పోలేరమ్మవే. మరి ఏ వూరి నుంచి కొట్టుకు వచ్చాయో సాక్షాత్తూ నిలబెట్టినట్లే రేవులో తినాయించుకు కూర్చున్నాయి." ఇంకా వాడు చెప్పకు పోతూనేవున్నాడు. వీరన్నా కాపులూ వింటూ విస్తుపోతున్నారు. "ఎక్కడేనా ఏట్లో వంగలైనా కొస్తాయి కాని పసిడికుండలు వందుతాయంటారా!" తల పండిన ముసలి పెదలూ, ముఠర్ధీలూ ముసిముసిగా నవ్వుతూ హేళన చేశారు.

సూర్యుడు నెత్తి మీది కొచ్చేవేళకు పాలెం పాలెమంతా ఏటివొడ్డున గుమిగూడింది. తలకొకరకంగా ఈ విచిత్రాన్ని వ్యాఖ్యానించుకుంటున్నారు.

"ఏది ఏమైతేనేం— మనం అదృష్టవంతులం. తల్లి మన వూళ్ళో ఎవర్నీ బలి గోరకుండా తన పసిడి కుండల్ని తానే తెచ్చేసుకుంది" ఆనందంతో ప్రజలు అమ్మకు హారతులిస్తున్నారు.

క్రొత్త అమావాస్య వచ్చేసోంది. పైకి పోయిన పసిడికుండలు పాలెం ఏట్లో దొరికాయిగదా. మళ్ళీ ప్రతిష్ఠ చేయించాలేమో! పెద్దలకే పెద్ద సందేహం మొదలయ్యింది. వీరన్న కాపు "ఔను అదీ ఆలోచించవలసిందే" అన్నాడు. ఆవాళ చీకటి పడగానే వీరన్న కాపు దగ్గరకు యానాది వీరమ్మ రావడం కొంత విడ్డూరంగానే అవుపించింది. "కామందులు ఈ పాటకపుదానికి చిన్న సాయం చెయ్యాల బాబుగారూ!" ప్రాధేయపడుతూంది.

"ఏంవిటే వీరీ- ఏంవిటదీ?"

"పెదకాపుగారు టౌనుకు వెళ్ళి పోలీసోరితో నిజం చెప్పి సుబ్బడు నెలాగైనా విడిపించుకు రావాలండి"

"నీ కులం నైజం పోనిచ్చుకున్నావు గాదే- అసలు నిజం తేలనిదే వాళ్ళు వాణ్ణి వదులారా?"

"బాబుగారూ! తమకు తెలవనిదేముందీ? అంతో యింతో ఖర్చయితే ఆ డబ్బు నేనిచ్చుగుంటాను- తమరీ సాయం జెయ్యాల తప్పదు."

"సరే- పసిడికుండలు ఎలాగూ దొరికాయి గనుక— నా శాయశక్తులా ప్రయత్నిస్తాను."

"ఇంకొక్క చిన్న మనవి కాపుగారూ. ఈయేటి సంబరం కర్చు నేనే పెట్టుకుంటానండి" వీరన్నకాపు వరాకు చిత్తగిస్తున్నవాడల్లా అదిరిపడి "వీరీ! ఏంవిటి నువ్వనేది-జాతర ఖర్చు నువ్వు పెట్టుకుంటావా" అన్నాడు.

"ఔనండి. మొన్న మావోడికి నెత్తురుభేదులూ, వాంతులూ అయ్యాయి. పోలేరు తల్లికి మొక్కుకున్నానండి. పాపమూ, పుణ్యము భగవంతుడికే దెలియాలి— నా మొర ఆలకించి చల్లని తల్లి కాపాడింది.


మీరు మిక్సీగ్రైండరు కొనాలనుకుంటున్నారా?

మీకు ఏది కొనాలో ఎన్నుకొనేందుకు మేము సహాయపడగలం. మీ ఇంటి వద్ద ఉచితంగా ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుంది (విజయవాడ పట్టణం వరకే పరిమితం) కొనాలనే నియమంలేదు. దయచేసి సంప్రదించండి.

ఫోన్ : 76369

ఆడియో విజన్

ప్రకాశం రోడ్డు, విజయవాడ—2.

ఆథరైజ్డు డీలర్సు :

ర్యాలీమిక్సు, మెకో మిక్సు, క్లీరటోన్.



ఋణం

వ్యాపారాభివృద్ధికోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆ పైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోను : 395126

SUPREME CORPORATION (BANKERS)

F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో

ఉన్నత ప్రమాణపు పుస్తకాలు
అనేక లక్షల మంది ఎంచుకునేవి

| | రూ. |
|---|---|
| గల్ఫ్ సర్వీస్ సమాచార గైడు | 35/- |
| రేడియో అండ్ ట్రాన్సిస్టర్ గైడు | 15/- |
| టివి సర్వీసింగ్ మేడ్ ఈజీ | 20/- |
| 300 కుటీర పరిశ్రమల గైడు | 30/- |
| సెక్స్ అట్లాస్ (యు.ఎస్.ఎ ప్రచురణ) | 15/- |
| పడక గదిలో 63 రంగుల ఫోటోలు | 15/- |
| పురుషుడు స్త్రీని వశపరచుకునే విధానం | 15/- |
| కామ సూత్రాలు (వాత్స్యాయన) | 15/- |
| కోక శాస్త్రం (112 బొమ్మలతో) | 15/- |
| 144 రహస్య కెమెరా ఫోటో అల్బమ్ | 30/- |

మీ ఆర్డరుతో బాటు. దయచేసి. పోస్టేజి మరియు పేకింగ్ లకుగాను రు.4/- అడ్వాన్సు పంప గోరెదము

**RAJKAMAL PRAKASHAN**
**(1B) ALIGARH 35**

SUPER SOFT COTTON
**Tango®**
**BRIEFS**
**Tango®**
**BANIANS**

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

శ్వేతవర్ణపుమచ్చలు



క్రొత్తగా కనిపెట్టబడినది. మచ్చుంపై కొద్దిగా మందు పేసినట్లయితే శాశ్వతమైన దివ్య మలినం క్రమంగా వదులుతుంది. ఆ మచ్చుల యొక్క రంగు మారిపోయి అసలు వర్ణంలో కలిసిపోతుంది. ఒక్కసారి వాడండి మరియు దాని ప్రభావాన్ని చూడండి.

**SHYAM AYURVED BHAVAN**
**P.O. KATRI SARAI (GAYA)**

ప్రొక్కు- చెల్లించుకుందామనీ."

"సరే- చూద్దాం" అని లేచాడు వీరన్న కాపు.

పాలెం ఈ అమావాస్యకు మలిసారి యెత్తించిన పసిడికుండల తీర్థం జరుపుకుంటోంది. ఆ మాటకు వస్తే ఈ యేటి సంబరం పోలేరమ్మది కాదు- యానాది వీరమ్మదే అన్నా తప్పులేదు. "సొమ్మొకడిదీ సోకొకడిదీ" ఇంజామా, పగడ్బందీ చేయించింది పెద్దకాపైతే ఖర్చు అంతా వీరమ్మదే. యానాది కామమ్మే ఈనాటికీ పాటిమీద వీరమ్మగా వెలిసింది. ఊరబంతి వేయించారు. ఎటొచ్చీ గవర్నమెంటువారు కాదన్నారనిపుంజుల్నీ పోతుల్నీ బలివెయ్యడం జరగలేదు. బళ్ళకుబళ్లు కుంబాలే నడిచాయి. మళ్ళీ చుట్టువట్ల పదూళ్ళ జనం యెగబడ్డారు తీర్థానికి. అరటిపళ్ళ గెలలు ఖర్జూరం దిమ్మలు. నెంబరు గుండు ఆటలు రంగులరాట్నాలు, మూతుల్లో త్రొక్కే సైకిళ్ళు. మాయబొమ్మల మాట్లాటలు. చల చలన చిత్రాల ప్రదర్శనలు "కాశీ పట్నం చూడరబాబూ. గంగా నదినీ చూడరబాబూ" అంటూ క్రొత్త క్రొత్త వింతలు పాలెం వీధుల్లో విహరిస్తున్నాయి. జాగారంనాటి రాత్రి వీరమ్మ పెదకాపుతో జెప్పి మందు కాల్పు పెట్టించింది. ఎన్నడూ లేనంతగా పాలెం తిరణాల యిబ్బడిముబ్బడిగా జనాలను తన చుట్టూ త్రిప్పుకున్నది. "నిజమే - మన మంతా చల్లగా వుండాలిగాని పోలేరు తల్లి తలచుకుంటే ఇలాంటి సంబరాలు ఏడాదికి పదికి పైగా చేయించుకోదూ" అనుకున్నారు ప్రజలు.

సంబరం సందడిలో యెప్పటినుంచి అనుకుంటుందో వీరి-సుబ్బయ్యచేత, గవరయ్యచేత ఒట్లు పెట్టించాలని- ఏకాంతంలో పోలేరు తల్లికి సాగిలపడి యిద్దరినీ మ్రొక్కించి ఒకటికి రెండుసార్లు తల్లి వినేలాగ బిగ్గరగా వల్లె వేయించింది "తల్లీ బుద్ధొచ్చింది. ఇంక ఈ జన్మలో దొంగతనాని కెళ్ళం. లెంపలేసుకుంటున్నాం. క్షమించు తల్లీ. రెక్కల కష్టం చేసుకునే బతుకుతాం. మమ్మల్నీ. మా కుటుంబాల్నీ పిల్లా మేకల్ని చల్లగా కాపాడు." ఇది— ఆ యిద్దరి దొంగలదీ శపథం. వీరమ్మ కళ్ళ వెంబడి జలజల నీళ్ళు జాలువారాయి. మాటంటే అన్నారుగాని వాళ్ళిద్దరూ దాన్ని నిలబెట్టుకోవాలి. పోలేరమ్మ వాళ్ళిద్దరిచేతా దాన్ని నిలబెట్టించాలి ఈ సత్యాన్ని భవిష్యతులో కాలమే నిరూపించాలి. ఇదీ వీరమ్మ తపన జరిగిందిమాత్రంఒకటిసుబ్బయ్యా. గవరయ్యా మరి చోరం నేరం పూనెత్తితే

ఒట్టు! దుమ్మూ. ధూళి రేపుకుంటూ జనం లేవదీసిన రణగొణ ధ్వనులమధ్య సంబరం సాగిపోయింది. ప్రపంచం పోకడకు పకపక నవ్వుకుంటున్నట్లు గుడిమీద అటు ఇటు కదలాడాయి పోలేరమ్మ పసిడి కుండలు. ★

"నాకు ఎదుటివారి మాట ఆదరించడం అంటే గొప్ప సరదా అందులో ఏదో మంచి ఉండకపోదు" అన్నాడొకతను.



"అయితే నువ్వు వెంటనే నోర్మూసుకో" అన్నాడు అతని ఎదుటి అతను

★

వెంకట్రావుగారు గుర్రం మీద షికారు కెళ్తూ కిందపడి తుంటిఎముక విరగకొట్టుకున్నారు. గుర్రం వెంటనే పరిగెత్తుకు వెళ్ళి డాక్టర్ని ఎక్కించుకొని వెంకట్రావుగారు పడినచోటుకు తీసుకొచ్చింది.

ఒక స్నేహితుడు అది చూసి- "మీ గుర్రం చాలా తెలివైనదండీ" అన్నాడు.

"నిజమే కాని, మీ రనుకున్నంత తెలివైనది కాదు. అది పశువుల డాక్టర్ని తీసుకొచ్చింది మరి!

★

ఒక ఆఫీసులో బుచ్చబ్బాయి అనే రికార్డు కీపర్ మేనేజర్ గదిలోకి ఒక పెద్ద కేకును తీసుకెళ్ళి.

"చివరిసారి పదేళ్ళక్రితం నా జీతం పెరిగిన సందర్భంలో జరుపుకునే ఈ చిన్న వేడుకలో మీరు కేక్ కట్ చెయ్యాలి" అన్నాట్ట!

★

ఒకప్పుడు అవకాశం వచ్చి తలుపు తడుతుంది. తతిమ్మా వేళల్లో తలుపు తట్టడం వల్ల అవకాశం చేజారిపోతూ వుంటుంది.